# నవభూమి

జిల్లా అనుబంధం

03 డిసెంబర్,2024 మంగళవారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in


విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసేలా

# సీఎం పర్యటన

◆ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్



**బాపట్ల - నవ భూమి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కార్యక్రమం విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసేలా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్ అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కోన శశిధర్,కమిషనర్ విజయరామరాజు,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలను సోమవారం పరిశీలించారు.విద్యార్థుల తల్లిదండ్రులు,టీచర్ల సమావేశం నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశానికి ఏర్పాట్లను పరిశీలించారు.పాఠశాలలో కలియ తిరిగారు.విద్యార్థులు,ఉపాధ్యాయులతోనూ మాట్లాడారు. విద్యార్థుల ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చా కార్యక్రమంపై సమీక్షించారు.పాఠశాల ఆవరణలో రంగవల్లులు,టగాఫ్ వార్ పోటీలు నిర్వహించే అంశాలపై ఆయన వివరాల అడిగి తెలుసుకున్నారు.ఆయా తరగతి గదులను పరిశీలించారు. ముఖ్యమంత్రి హాజరయ్యే తల్లిదండ్రుల సమావేశంలో ఎక్కడెక్కడ పాల్గొంటారో చర్చించారు.విద్యార్థులతో చర్చించి ప్రాంతం,భోజనం చేసే ప్రాంతం,పరిశీలించే పాఠశాల భవనం తరగతి గదులను పరిశీలించారు.ముఖ్యమంత్రి హాజరయ్యే విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరి శశిధర్ అన్నారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు కేవలం విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులను మాత్రమే పాఠశాలలోకి అనుమతించాలన్నారు.ఇతరులను అనుమతించరాదన్నారు.పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా 919 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు.వారి తల్లిదండ్రులందరిని పిలిపించాలన్నారు. మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు సిద్ధం చేయాలన్నారు.అధికారులు మరింత పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వాన పత్రికలను విద్యార్థులే సిద్ధం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.సృజనాత్మకతతో విద్యార్థులు తయారుచేసిన ఆహ్వాన పత్రికలను సచివాలయాల సిబ్బంది తల్లిదండ్రులకు అందజేస్తారని చెప్పారు.విద్యార్థులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం జయప్రదం చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లను ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆయన వివరించారు.పోలీస్ కవాతు మైదానంలో హెలిప్యాడ్ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




అనంతలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు

# ఎన్ని ఏర్పాటు చేస్తారు

◆ నైపుణ్యాభివృద్ధి శిక్షణ వల్ల ఎంతమందికి ఉపాధి అవకాశాలు

◆ పార్లమెంట్లో ప్రస్తావించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 02 నవభూమి**

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ప్రశ్న సంఖ్య 81, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వివరాలు అభివృద్ధి గురించి కేంద్ర నైపుణ్యాభివృద్ధి ఉపాధి కల్పనా - కేంద్ర మంత్రిని ఎంపీ అడిగిన వివరాలు 1. దేశవ్యాప్తంగా స్థాపించబడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాల (%జశీజుం%) మొత్తం సంఖ్యను, రాష్ట్ర వారీగా, వాటి అమలు చేస్తే రంగాలు సహా వివరించగలరు.(2) ప్రతి రాష్ట్రంలో, జిల్లా వారీగా, కార్యనిర్వహణలో ఉన్న సీ ఓ ఈ ఎస్ సంఖ్యను వివరించగలరు.(3 ) ప్రతి రాష్ట్రంలో సీ ఓ ఈ ఎస్ ద్వారా శిక్షణ పొందిన లబ్ధిదారుల సంఖ్యను, ఉద్యోగాల లేదా నియామకాల వివరాలు సహా వివరించగలరు.(4) ఈ సీ ఓ ఈ ఎస్ స్థాపన నిర్వహణ కోసం ఖర్చు అయిన ఆర్థిక అంచనాలు, వాటి నిర్వహణ కోసం అనుసరించిన నిధుల సరఫరా విధానం, ప్రభుత్వ ఆర్థిక సహాయం, ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం మొదలైనవి వివరించగలరు.(5) భవిష్యత్తులో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో మరింత సీ ఓ ఈ ఎస్ స్థాపించడానికి ఎటువంటి ప్రతిపాదనలు ఉన్నాయా? ఉన్నాయంటే వాటి వివరాలు మరియు లేని పక్షంలో, దానికి కారణాలు ఏంటీ? తెలపగలరు అని సంబంధిత మంత్రి నీ పార్లమెంటులో ఎంపీ అడగడం జరిగినది. వీటివల్ల మా పార్లమెంటరీ, ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.కేంద్ర మంత్రి నైపుణ్యాభివృద్ధి పునరుత్పాదకతకు సంబంధించి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ ఆనంతపూర్‌లో పునరుత్పాదకత శిక్షణపై ఉన్న అవకాశాలను హైలైట్ చేశారు.పార్లమెంటులో ఎంపీ జి. అంబికా లక్ష్మీనారాయణ అడిగిన లోక్ సభ ప్రశ్నకు జవాబుగా, నైపుణ్యాభివృద్ధి, సంస్థాపన శాఖ మంత్రి జయంత్ చౌదరి, మంత్రిత్వ శాఖ యొక్క కృష, ప్రణాళికలపై సమగ్ర వివరాలను అందించారు.మంత్రి సమాధానంలోని ముఖ్యాంశాలు:సి ఓ ఈ ఎస్ స్థాపన 2019లో మార్గదర్శకాలు జారీ చేసిన తర్వాత, మంత్రిత్వ శాఖ 6 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను (%జశీజుం%)స్థాపించింది.ఈరంగంలో నైపుణ్య మండళాలు వివిధ రాష్ట్రాలలో 202 అదనపు సీ ఓ ఈ ఎస్ ను స్థాపించాయి, ఇవి వివిధ పరిశ్రమల రంగాలకు సేవలు అందిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే, ఎస్ ఎస్ శ్రేణిలో 8 సీ ఓ ఈ ఎస్ కార్యకలాపాలు ప్రారంభించాయి, ఇది రాష్ట్రం యొక్క నైపుణ్యాభివృద్ధి పై ప్రేరణాత్మక దృష్టిని చూపుతుంది.ఈ రంగం నైపుణ్య శిక్షణ సంస్థల పాత్ర:36 రంగంలు నైపుణ్య మండళాలు పరిశ్రమ ఆధారిత సంస్థలుగా పనిచేస్తున్నాయి, మంత్రిత్వ శాఖతో కలిసి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగానైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అనుకూలం చేసుకుంటున్నాయి.గ్రీన్ సెక్టార్ ఉద్యోగాలపై దృష్టి :పచ్చరంగం ( గ్రీన్ సెక్టార్ ) నైపుణ్య క్లస్టర్లు విశేష విజయాలను సాధించింది, సౌర శక్తి, గాలివాహక శక్తి, వ్యర్థ నిర్వహణ, గ్రీన్ హైడ్రోజన్, చిన్న హైడ్రో ప్రాజెక్టులలో 5,82,579 మందిని శిక్షణ ఇచ్చింది.ఆనంతపూర్‌లో శుభ శక్తి ( పునర్పుత్పాదక ఇంధన) శిక్షణపై సప్లిమెంటరీ ప్రశ్న ఎంపీ జి. లక్ష్మీనారాయణ ఆనంతపూర్‌ను శుభ్రశక్తి ( పునరుత్పాదక ఇంధన కేంద్రం) హబ్‌గా ప్రత్యేకంగా ప్రస్తావించారు, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 62 శాతం శుభ్రశక్తి సామర్థ్యాన్నిఅందిస్తుంది.రెండు ప్రముఖ సౌర పార్కులను కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శుభ్రశక్తి విధానం-2024 కింద ప్రపంచ స్థాయి శక్తి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనను కూడా ఉంచారు. సప్లిమెంటరీ ప్రశ్నకు మంత్రి .. ఆంధ్రప్రదేశ్ పచ్చరంగం ( గ్రీన్ సెక్టార్) సాంకేతికత , శిక్షణ కార్యక్రమాలలో ముఖ్యమైన నాయకత్వాన్ని గుర్తించారు.ఆనంతపూర్‌లో శుభ్రశక్తి రంగంలో నైపుణ్యాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో గ్రీన్ సెక్టార్ కౌన్సిల్ యొక్క పాత్రను పెంచే అవకాశాన్ని ముఖ్యంగా పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రినికలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం డిసెంబర్ 02 నవభూమి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఢిల్లీలో కేంద్ర నైపుణ్య అభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్ మంత్రి జయంత్ చౌదరి ని కలిసి జిల్లాలో నైపుణ్య అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని,అనేక మంది నిరుద్యోగులకు ఈ నైపుణ్య అభివృద్ధి సంస్థల ద్వారా ఉపాధి కల్పించాలని, జిల్లాలో సూర్యరశ్మిని ఉపయోగించుకొని స్వచ్ఛమైన ఇంధన పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఉపయోగించుకోవాలని వాటికి కావాల్సినటువంటివి నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో శిక్షణ అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఎక్కువ శాతం అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# కువైట్ ఖాదర్ బాషా మృతి బాధాకరం

## వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం డిసెంబర్ 02 నవభూమి** వైయస్ఆర్ సీపీ మైనార్టీ నాయకులు కువైట్ ఖాదర్ బాషా అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం తో కలిసి రుద్రంపేటలోని ఖాదర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఆయన భౌతికకాయానికి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఖాదర్ బాషా మొదటి నుండి పార్టీ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారు. అందరితో కలిసి మెలిసి ఉండేవారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని,వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. వారితో పాటు సైఫుల్లా బేగ్, కాగజ్ ఘర్ రిజ్వాన్, చింతా సోమశేఖర్ రెడ్డి, రాధ కృష్ణ, అమర్ నాథ్ రెడ్డి,గుల్జార్ పేట గఫూర్ తదితరులు ఉన్నారు.

# మణికేశ్వరం ఆలయాన్ని సందర్శించిన.. దేవాదాయశాఖ అధికారి

**మణికేశ్వరం, డిసెంబర్ 2 (నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని, దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాసరావు సందర్శించారు. ఈయన ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సందర్శన అనంతరం ఆలయ ప్రహరీ గోడ, రాజగోపురం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా,ఈఓ వాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుల సంక్షేమానికోసం..సాయుధ దళాల పతాక నిధికి

# ఉదారంగా విరాళాలను ఇవ్వండి

- 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
- పోస్టర్లను, కార్ ఫ్లాగ్స్, స్టిక్కర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
- అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం డిసెంబర్ 02 : నవభూమి** ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న జరుపుకునే సాయుధ దళాల పతాక దినోత్సవంను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అలాగే మన దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులను నిర్వర్తిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికుల సంక్షేమానికోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా, విరివిగా విరాళాలు అందించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, మాజీ సైనికులకు మన పౌర సమాజం అండగా ఉండాలని, చేయూత నివ్వాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లో సోమవారం జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సాయిధ దళాల పతాక దినోత్సవంను పురస్కరించుకొని రూపొందించిన స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్, పోస్టర్స్, కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రాధాన్యత, సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులకు వివరించి కరపత్రాలను అందించి, విరాళాల సేకరణకు జిల్లా అధికారుల సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు సాయుధ దళాలలో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావస కార్యక్రమంలో అమరులైన వీర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలు విరాళాలు అందించవలసిందిగా కోరారు. మన దేశ సాయుధ దళాలు యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను దృఢ సంకల్పము మరియు ఏకాగ్రతతో దేశసేవ చేస్తున్నారని, మాతృదేశం కొరకు అసువులు బాసిన వీర సైనికులు వారి వితంతువులు, కుటుంబ సభ్యులపై దేశ ప్రజల బాధ్యతను ఈ పతాక దినోత్సవం గుర్తు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్మీ, వైమానిక, నౌకాదళములకు చెందిన సైనికులు అహర్నిశలు దేశం సరిహద్దుల ద్వారా శత్రువులు మాతృభూమిలోకి చొరబడకుండా భూభాగాన్ని గగన తలాన్ని సముద్రతీరాలపై ఎంతో అప్రమత్తంగా ఉండి కాపాడుతున్నారని తెలిపారు. ఎంతో ధైర్యముతో మాతృభూమికై తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు భారతదేశ ప్రజలందరూ నివాళులు అర్పించే దినం సాయుధ దళాల దినోత్సవం అని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా దేశంలో ఆయా ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యా సంభవించే వరదలు, భూకంపాలు, తుఫానులు వాటిల్లినప్పుడు మరణానికి సైతం వెనకాడకుండా సైనిక దళాలు చేపట్టిన సహాయ కార్యక్రమాలుదేశప్రజల మన్ననలను, అభిమానాన్ని చూర గొంటున్నాయని తెలిపారు. దేశ సేవలో భాగంగా సైనిక దళాలుచేస్తున్న సేవలు అభినందనీయం, చిరస్మరణీయం అని అభివర్ణించారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సైనికులు మరియు యుద్ధ సమయంలో మరణించిన వారి వారసుల సంక్షేమం కొరకు జిల్లాలోని ఎన్.సి. సి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హుండీ ద్వారా ప్రజల నుండి విరాళాలను సేకరించి స్టిక్కర్లను, కార్ ఫ్లాగ్స్ ఆయా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు పంపి వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయమును విరాళముగా స్వీకరించబడుతుందని కలెక్టర్ తెలిపారు. విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఎస్.బి.ఐ ఖాతా నెం. 62076956433 ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్. %ంఔ×బీ% 0021438 ద్వారా కూడా అందించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# బాల్య వివాహాలు అరికడదాం- బాల్యాన్ని రక్షిద్దాం

- కర్నూలు జిల్లాను బాలల స్నేహ జిల్లాగా ఏర్పాటు చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**కోసిగి డిసెంబర్2(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని ఏ పి మోడల్ స్కూల్లో ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని మండలముగా కోసిగి మండలాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహ%శీ% చేసుకున్న, నిర్వహించిన,సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విధింప బడుతాయన్నారు. లైంగిక నేరాలనుండి బాలలకు రక్షణ చట్టం,2012 కూడా వర్తిస్తుందని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 100 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసినారు.ఆర్ డి టి కోసిగి ఏరియా టీం లీడర్ కృష్ణయ్య మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కుడా తమ హక్కులను మరియు భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే తల్లిదండ్రులు పుట్టుక నుండే అబ్బాయి ని ఒక విదంగా అమ్మాయి ని ఒక విదంగా చుసేవిధానం రూపుమాపి సమాన అవకాశాలు అందించాలి మరియు వారసులు అంటే అబ్బాయిలు మాత్రమే కాదు అమ్మాయిలు కుడా అని తెలియజేసినారు అంతే కాకుండా ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ,కళాశాల ప్రిన్సిపాల్ సమీరారెడ్డి, ఉప ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి,ఉపాధ్యాయ బృందం,ఆర్ డి టి సి ఓ నాగేంద్ర,సమన్వయకర్త వీరేష్ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పునఃప్రారంభం






**నెల్లూరు,డిసెంబర్ 3,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ పంపు సెంటర్ ప్రాంతంలో సరస్వతి నగర్ దగ్గర ఉన్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ను కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్ నుంచి మాగుంట లేఔట్ రహదారిలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పునః ప్రారంభించారు. బ్యాంక్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ నెల్లూరు జిల్లా హెడ్ విజయ్ సారధి పాల్గొని.. హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సరస్వతి నగర్ శాఖ మేనేజర్ కే చంద్రశేఖర్,బ్యాంకు సిబ్బందితో కలిసి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ను అట్టహాసంగా పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సరస్వతి నగర్ శాఖ మేనేజర్ కే చంద్రశేఖర్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్ ప్రాంతంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సరస్వతి నగర్ శాఖ ఉండేదని.. ఈ ప్రాంతం నుంచి మాగుంట లేఔట్ ప్రాంతంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ను మార్చబడిందని ఈ విషయాన్ని బ్యాంక్ వినియోగదారులందరూ గమనించాలని కోరారు.బ్యాంకింగ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సరస్వతి నగర్ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎగిసిపడుతున్న పాతాళ గంగ

### సొంత నిధులతో స్కూల్లో బోరు వేయించిన ముస్లిం సోదరులు

### తాగునీరు బోరు వేసే సమయంలో ఎగిసిపడుతున్న పాతాళ గంగమ్మ

### సంతోషం వ్యక్తం చేస్తూ కేరింతలు వేసిన విద్యార్థులు

**కోసిగిడిసెంబర్2(నవభూమి)** కోసిగి బాలుర హైస్కూల్లో 1300 మందిపై గా విద్యార్థులు చదువుతున్నారు. అయితే తాగునీటి సమస్యలతో విద్యార్థులు. ఇబ్బందులు పదుతున్న తరుణంలో ఇటీవల హైస్కూల్ ను సందర్శించిన మాజీ ఐజి ఇక్బాల్ కొరికమేరకు. దాతలు. సోమవారంనాడు సాతనూరు కి సంబంధించిన ,మదర్ తెరిస్సా సంఘం,జనజీవన్ జ్యోతి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు, కాజా బందే నవాజ్ ,నజీర్. సుమారు 60 వేల రూపాయలతో . తాగునీటి కోసం బోరు వేయించారు. అయితే 380 అడుగుల్లోనే మూడించులు పైబడి పాతాళ గంగమ్మ పైకి రావడంతో ఉపాధ్యాయులు,విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.అయితే విద్యార్థులు మాట్లాడుతూ చాలా రోజులనుండి స్కూల్లో మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు, ఇబ్బందులు పడేవారమని తెలిపారు.భోజనం చేసిన తర్వాత బయటికి వెళ్లి తాగునీటి ట్యాంక్ దగ్గరికి వెళ్లి మరియు రోడ్డు పైన ఉన్నటువంటి హొటళ్ళు దగ్గరికి వెళ్లి నీళ్లు తాగేవాళ్ళమన్నారు. అయితే ఇప్పటినుండి అలాంటి ఇబ్బందులు మాకు ఉండవని, సంతోషం వ్యక్తం చేస్తూ దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.



## కన్నుల పండుగగా

# శివపార్వతుల కల్యాణోత్సవం

- వేమిరెడ్డి సోదరులు నేతృత్వంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం
- లక్ష దీపోత్సవం,శివపార్వతుల కల్యాణోత్సవం
- శివనామ స్మరణలతో మార్మోగిన గండవరం
- భక్తులతో కిటకిటలాడిన గండవరం గ్రామం













**నెల్లూరు,డిసెంబర్ 2,(నవభూమి)::**నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గం పరిధిలోని గండవరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఉదయకాలేశ్వర దేవస్థానంలో వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సోదరుల నేతృత్వంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.స్థానిక భక్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులతో గండవరం గ్రామం పోటెత్తింది.అర్చక స్వాముల వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ శివపార్వతులను ఒకటయ్యారు.ఆదివారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణోత్సవంతో పాటు శ్రీ నాగేంద్ర మహాదర స్వామి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.తొలత ఋుతికులు వేద మండపంలో ఉత్సవమూర్తులైన స్వామిని అమ్మవార్లను సుందరంగా అలంకరించి పుణ్యా వచనం,గణపతి పూజ విశ్వక్సేన ఆరాధన తదితర కార్యక్రమాలను అనంతరం కళ్యాణ మహెూత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవాన్ని స్థానిక భక్తులు తిలకించి తరించారు.అనంతరం కార్తీక మాసం ముగింపు సందర్భంగా కార్తీకదీపం మహెూత్సవం,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మనువాద మతోన్మాదుల చెర నుండి

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

### డిహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్

**కోసిగి డిసెంబర్1(నవభూమి)** దళిత హక్కుల పోరాట కర్నూలు జిల్లా మహాసభలు డిసెంబర్ ఐదో తారీకు జరుగుతున్న సందర్భంగా. కోసిగి మండల సమితి సమావేశం హెచ్ ఓంకారమయ్య అధ్యక్షతన సోమవారంనాడు జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి సి. మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినభారత రాజ్యాంగం నేడు మనవాద మతోన్మాదులు మార్చి మనుసంస్కృతి అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారి చెరువు నుండి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన తెలియజేశారు. భారత రాజ్యాంగంలో దళితులకు కల్పించిన మౌలిక హక్కులను మతంతో నిమిత్తం కాకుండా అందరికీ వర్తించేలా చట్టాన్ని సవరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారి డిమాండ్ చేశారు. అట్లాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఎన్ ఎస్ ఎఫ్ డి సి స్కీమ్ ను గత ఐదు సంవత్సరాల నుంచి కూడా దళితులకు ఎలాంటి నిధులు కేటాయించకుండా తస్కారం చేస్తా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుంచి కూడా ఎస్సిఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేస్తా ఉన్నదే తప్ప ఏ మూలన కూడా వాటిని ఖర్చు చేయకుండా ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించడం చాలా దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు రావాల్సిన నిధులను మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు. భాస్కర్ యాదవ్ జిల్లా సమితి సభ్యులు.తిమ్మయ్య మండల కార్యదర్శి గోపాల్. కౌతాళం మండల కార్యదర్శి ఈరన్న మంత్రాలయం మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మండల దళిత నాయకులు దావీద్. ఆంజనేయ.గాబ్రేలు స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు



# ఆర్‌టిసి పలు సమస్యలపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న సన్నపురెడ్డి సురేష్ రెడ్డి



**నెల్లూరు,డిసెంబర్ 2,(నవభూమి)::**ఇటీవల కొలువు తీరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పాలకవర్గం చైర్మన్ కొనకళ్ల నారాయణ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ టి సీలోని ఉద్యోగుల ప్రయోజనాలు,వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిరత్నం,జోనల్ చైర్మన్లు,నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి,కడప చైర్మన్ పూల నాగరాజు,విజయవాడ రెడ్డి అప్పలనాయుడు, విజయనగరం దొన్ను దొరలతో పాటునాలుగు రీజినల్‌ల ఈడీశాఖ అది కారులు,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# 4 కోట్ల రూపాయల నిధులతో కొత్త కాలువ

## కోడూరుపాడు రోడ్డును ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు,డిసెంబర్ 2,(నవభూమి)::**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్ లో 4 కోట్ల రూపాయల నిధులతో కొత్త కాలువ - కోడూరుపాడు రోడ్డు ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,ఒకటవ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 4 కోట్ల రూపాయల నిధులతో వేగవంతంగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి ప్రజలకు అందించడం సంతోషంగా ఉందన్నారు. 3వ మైల్ నుంచి నారాయణరెడ్డిపేట వరకు దాదాపు 9 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 1వ డివిజన్ అతిపెద్ద డివిజన్ అని,గత ఎన్నికల్లో తనకు ఈ డివిజన్ ప్రజలు ఏకపక్షంగా భారీ మెజారిటీని ఇచ్చారన్నారు. ఈ డివిజన్ లో అన్నిరకాల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కుడుముల చిరంజీవి,కార్పొరేటర్లు జానా నాగరాజుగౌడ్, పడిగినేటి రామ్మోహన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు జావీద్,రామిరెడ్డి రమేష్ రెడ్డి,తంబి శ్రీనివాసులు,రాచూరి జానకిరామయ్య,షేక్ జబ్బార్,దాట్ల చక్రవర్ధన్ రెడ్డి,ఒట్టూరు సురేంద్ర, ముచ్చుకాయల వేణు యాదవ్,ప్రసాద్,పాల్గొన్నారు.

# రాజ్యసభ సీటును ముస్లింలకు కేటాయించాలి



**గుంటూరు, డిసెంబర్ 2 (నవభూమి)** తెలుగుదేశం పార్టీ భర్తీ చేయనున్న రాజ్యసభ సీట్లలో ముస్లింలకు ఒక సీట్లో అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ విజ్ఞప్తి చేశారు సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గతంలో కూడా తెలుగుదేశం పార్టీ లాల్ జాన్ బాషా కు అవకాశం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు ముస్లిం మైనార్టీ లందరూ తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అండ గా ఉంటున్నారని ఆయన చెప్పారు. ప్రస్తుతం రాజ్యసభ సీట్లు భర్తీ చేయనున్న దృష్ట తెలుగుదేశం పార్టీ అధిష్టానం ముస్లింలకు అవకాశం కల్పించే దిశగా ఆలోచించాలని కోరారు. పెద్దల సభలో ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ముస్లింలకు అవకాశం కల్పించలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలుగుదేశం పార్టీ పార్టీలో పనిచేసిన సీనియర్ నేతలను గుర్తించి ముస్లిం మైనార్టీల వాడిని పార్లమెంట్లో వినిపించే సమర్థవంతమైన నాయకులకు అవకాశం కల్పించాలని మహమ్మద్ ఖలీలుద్దీన్ కోరారు

# వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి
- టిడిపిలో చేరిన పెద్దకటికే వ్యాపారస్తులు





**ఎమ్మిగనూరు, డిసెంబర్ 02 (నవభూమి):** పట్టణానికి చెందిన వైసిపి నాయకులు పెద్దకటికే వ్యాపారస్తులు సోమవారం టీడీపీ నాయకులు బందే నావాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో పెద్దకటికే వ్యాపారస్తులు ఇబ్రహీం, బందే నావాజ్, రహంతుల్లా, ఇలియాస్, జాకీర్, సత్తార్ లతో పాటు వారి అనుచరులు దాదాపు 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. పెద్ద కటిక వీధి నుంచి భారీ ర్యాలీగా వచ్చారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి పెద్దకటికే వ్యాపారస్తులు భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎవరు ఎలాంటి బెదిరింపులు ప్రలోభాలు పెట్టలేదని తాము స్వచ్ఛందంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పెద్దకటికే వ్యాపారస్తులు తెలిపారు. పట్టణ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి తాము మద్దతుగా నిలిచేందుకు పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల ముందు ఉంటాయి ఇప్పుడు రాజకీయాలు చేయాల్సిన అవసరం ఎవరికి లేదన్నారు. పార్టీ బలోపేతానికి అభివృద్ధికి సహకరించినందుకు పెద్దకటికే వ్యాపారస్తులు పార్టీలోకి వస్తున్నారని, ఎవరిని బెదిరించి పార్టీలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కొందరు వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పెద్దకటికే వారికి స్లాట్ హౌస్ 2014లో మంజూరు చేయించడం జరిగిందని, దాన్ని వైసిపి పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. గతంలో మంజూరు చేసిన పనులు సక్రమంగా చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఈరోజు అభివృద్ధికి సహకరించి పార్టీలో వస్తున్నారని ఇందుకు కొంతమంది అనవసర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో నా తండ్రి బివి మోహన్ రెడ్డి కి వీరికి అనుబంధం ఉందని కొత్త ఎవరు కాదన్నారు. పదవులకు ఆశించి ఎవరు పార్టీలోకి రావడంలేదని పార్టీ బలోపేతం కోసం ముందుకు వస్తున్నారు. అన్ని వర్గాలకు పట్టణంలోని ఉన్న ప్రతి వ్యాపారస్తులకు బీవీ కుటుంబం అండగా నిలుస్తుంది అన్నారు. ప్రతి వ్యాపారి బ్రహ్మాండంగా వ్యాపారం చేసుకునే విధంగా చర్యలు చేపట్టామన్నారు. కటిక కులస్తులకు ఖురేషి భవన్ పెట్టాలని నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు. ప్రతి కటికే వర్గానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ఎవరు చేయాల్సిన అవసరం లేదన్నారు. స్వేచ్ఛగా వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాలని, చేపట్టబోయే శాశ్వత పనులు ద్వారా శాశ్వతంగా నిలుస్తాయన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి కేజీబీవీ ప్రిన్సిపాల్‌కీ వత్తాసు పలుకుతూన్న

# డిఈఓని సస్పెండ్ చేయాలి

- విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర విద్యశాఖమంత్రి నారాలోకేష్‌కు పోస్ట్ కార్డుతో ఫిర్యాదు

**ఎమ్మిగనూరు,డిసెంబర్ 02 (నవభూమి):** కేజీబీవీ అవినీతి పాల్పడిన ప్రిన్సిపాల్ కు వత్తాసు పలుకుతూ కాలయాపన చేస్తున్న డిఈఓ ని సస్పెండ్ చేయాలి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్ నాయుడు, మహేంద్ర బాబు, కృష్ణ, షాహిద్ అఫ్రిది, సురేంద్ర బాబు, రఘునాథ్, వెంకటేష్, నాగరాజు పోస్ట్ ఆఫీస్ నందు అవినీతి కేజీబీవీ ప్రిన్సిపాల్ అక్రమాలు పై అలాగే ఆమె పై ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేని డి ఈ ఓ ను కూడా సస్పెండ్ చేయాలి ని విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కి పోస్ట్ కార్డ ద్వారా పోస్ట్ కార్డులు వేయడం జరిగింది. మూడు నెలల క్రితం ప్రస్తుతం ఉన్న డిఈఓ శ్యాముల్ పాల్ గారు ప్రిన్సిపాల్ కవిత గారిపై విచారణ జరిపి విద్యార్థుల నిధులను దుర్వినియోగం చేసిందని విద్యార్థులకు సరైన భోజనం కల్పించడం లేదని విధుల నుండి తొలగించి పూర్తిగా టర్మినేట్ చేస్తూ గత ఆగస్టు నెల 14వ తేదీన టార్మినేట్ చేయడం జరిగింది. అయితే తిరిగి డీఈఓ శాముల్ పాల్ గారే అక్కడే గత పదఐదు రోజుల క్రితం ప్రిన్సిపల్ కవిత గారికి రీ పోస్టింగ్ ఇవ్వడం ఏంటని విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని విద్యార్థుల ఆకలి కేకలు డిఈఓ మరియు విచారణకు వచ్చిన జీసీడిఓ గారు అప్పుడు కనిపించిన కేజీబీవీ ప్రిన్సిపల్ అవినీతి ఇప్పుడెందుకు కనిపించడం లేదో బహిరంగంగా చెప్పాలని ఇలా అవినీతి చేసిన ప్రిన్సిపల్ కు తిరిగి అక్కడే రి పోస్టింగ్ ఇచ్చి వత్తాసు పలకడం ఏంటని విద్యార్థులకు సరైన న్యాయం చేయనటువంటి డి ఈ ఓ,జీసిడిఓను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని అలాగే ప్రిన్సిపాల్ కవిత గారి రి పోస్టింగు ను రద్దుచేసి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని విద్య శాఖ మంత్రి గారికి పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది అన్నారు. ఇప్పటికి అయినా కలెక్టర్ గారి స్పందించి అవినీతి కేజీబీవీ ప్రిన్సిపాల్ ను తొలగించలి ని లేనిపక్షంలో నిరాహార దీక్షలకు కూడా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో నవీన్, నర్సింహా, బాబు, సూర్య, కలం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు న్యాయం చేయాలి



**మాడుగుల డిసెంబర్ 2 నవభూమి** గ్రామం లోని స్థానిక రెల్లి వీధిలో ఉన్న ఎస్సీ కుల వర్గీకరణలో భాగమైన రెల్లి కులస్తులకు న్యాయం చేయాలి అని మాడుగుల మండలం రెల్లి కులసంఘం ఆదివారం విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు వర్గీకరణ లో తమకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.మాడుగుల రెల్లి వీధిలో జరిగిన సమావేశం లో సంఘం ప్రతినిధులు బి.రాజారావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు అనుసరించి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై వన్ మెన్ కమీషన్ నియమించిందన్నారు.కాబట్టి ఎస్సీ వర్గీకరణ లో భాగమైన రెల్లి కులస్తులకు న్యాయం చేయాలి కోరారు.ఈ కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు కె.సుధాకర్ , పోలరాజు , పి.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల–నవభూమి:** జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆయన సమావేశం నిర్వహించారు.జాతీయ ప్రతిభ ఉపకార వేతనాల పరీక్షలు ఈనెల 8వ తేదీన జిల్లాలో జరుగుతాయని కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా పది పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయన్నారు.2,319 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు.పదిమంది చీఫ్ సూపరింటెండెంట్లు, మరో 10 మంది అధికారులు,99 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రాథమిక వైద్యం అందించడానికి 20మంది ఏఎన్ఎంలను నియమించామన్నారు.పరీక్షలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సులు నడపాలని,విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు.పోలీసుల బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్షలు సమర్థంగా నిర్వహించడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,డీఈవో పురుషోత్తం,అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులను పరామర్శించిన మంత్రి రామానాయుడు

**దెందులూరు డిసెంబర్ 2 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ దంపతులను పరామర్శించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ఇటీవలి కాలంలో టీడీపీ నాయకులు గంట ప్రసాదరావు తండ్రి ఘంటా రంగారావు మరణించడం తో సత్యవోలు లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ దంపతులను పరామర్శించారు.రంగారావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. పలువురు టిడిపి నాయకులు ఉన్నారు





## ఘనంగా సమరసత సేవా

# ఫౌండేషన్ వసంత ఉత్సవం

◆ జనవరి 5న జరగబోయే హైందవ శంఖారవాన్ని విజయవంతం చేయండి



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 2 :** సమరసత సేవా ఫౌండేషన్ ప్రారంభించబడి ఈ నాటికి 9 సంవత్సరాల పూర్తయినా సందర్భంగా సోమవారం వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం ఖండ కార్యవాహ ఎదురువాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ పి.వి.ఆర్.కె ప్రసాద్ ఆలోచనలతో సమరసత సేవా ఫౌండేషన్ ఆవిర్భావం జరిగి ఈ డిసెంబర్ 2 నాటికి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరం లోకి అడుగులు వేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. 60 మంది మఠాధిపతుల ఆశీస్సులతో ధర్మ ప్రచారం చేస్తూ అడుగులు వేస్తున్న తరుణంలో ఇంతవరకు అన్ని విధాల సహాయం అందిస్తూ పనిచేస్తున్న అందరికీ సమరసత సేవ ఫౌండేషన్ తరుపున అభినందనలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన, మత్స్యకార వివిధ ప్రాంతాలలో 822 దేవాలయాల నిర్మాణం మరియు నిర్వహణ చేయడం. ప్రతి ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం. బలహీన వర్గాలకు చెందిన 800 మందికి పైగా అర్చకులకు ఇప్పుడు ఈ ఆలయాలలో అర్చక స్వాములుగా సేవలందించే అవకాశం కల్పించడం. ఆలయ ప్రాంగణంలోనే 301 బాల వికాస్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. గిరిజన మండలాల్లో, గ్రామాలలో గిరిజన చరిత్ర, వారసత్వం మరియు సంస్కృతిని తెలియజేసే కరపత్రాలను, గిరిజన దేవతలను చిత్రీకరించిన స్టిక్కర్లను, ఇంటింటి ధర్మ ప్రచారంలో పంపిణీ చేయడం ఇవన్నీ సమరసత విజయలుగా పేర్కొన్నారు. అనంతరం జనవరి 5 న జరగబోయే హైందవ శంఖారావం ఆహ్వాన పత్రికలు గ్రామ గ్రామాన ఆహ్వానించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఖండ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు, ఎస్ఎస్ ఫ్ సభ్యులు శ్రీపతి నరసింహారావు, బాపులపాడు మండల కన్వీనర్ తట్టి సుబ్బారావు, మండల సహ కన్వీనర్ దావులూరి శ్రీహరి, బలరాం మరియు కార్యకర్తలు, గ్రామ భక్తి బృందం తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతకు నిలయంగా మారిన మండల కేంద్రం

# రోడ్డుపై ధర్నా చేపట్టిన ప్రజలు

◆ జ్వరాల బారిన పడుతున్న జనం-పట్టించుకోని అధికార యంత్రాంగం

◆ రోడ్లపైనే ప్రవహిస్తున్నమురుగునీరు









**పెద్దపంజాణి నవభూమి డిసెంబర్ 2** పెద్దపంజాణి మండలం పంజాణిసత్రం గ్రామాల్లో పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల స్థాయి అధికారులు తరచూ గ్రామాల్లో సంచరించడం ఫోటోలు తీసి పత్రికలకు ఇచ్చి ప్రచారం చేసుకుంటున్నారే తప్ప పలుచోట్ల పారిశుధ్యం అధ్వాన్నంగా మారిన పట్టించుకున్న పాపన్న పోలేదని పంజాణి ప్రజలు వాపోతున్నారు. సాక్షాత్తు ప్రభుత్వ శాఖ అధికారులు ఉండే మండల కేంద్రమైన పెద్దపంజాణిలోని పారిశుధ్య పరిస్థితులు దయనీయంగా మారాయంటే పరిస్థితులు ఊహించుకోవచ్చు. అధికారులు ఆర్ బాటలు తప్ప ఆచరణలో ఏ మాత్రం చేస్తుంది సూన్యమని ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రమైన పంజాణిసత్రంలో మసీదు వీధి ఉంది. ఈ మసీదు వీధి ప్రాంతంలో మురుగునీటి కాలంలో నిండిపోయి చెత్తాచెదరంతో పెరిగిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్న ఇక్కడ పారిశుధ్య పనులు పట్టించుకునే నాధుడే కరువయ్యారు పారిశుధ్యం అధ్వాన్నంగా మారడంతో పాటు మరుగునీరు నిల్వ ఉండడంతో కోలలుగా పురుగులు ఏర్పడి దోమల సంచారం పెరిగి ప్రజలు బారిన సైతం పడుతున్నట్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మండల కార్యాలయానికి కేవలం అర కిలోమీటర్ల దూరంలోనే ఈ ప్రాంతం ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మురుగునీరు కాలవలు నిండి ప్రార్థన స్థలంలోకి ఇళ్లలో ఒక సైతం వస్తుందని స్థానికులు వాపోయారు ఈ విషయంగా అధికారులకు ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పలమనేరు మదనపల్లి జాతీయ రహదారిలో బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార యంత్రాంగం కేవలం ఫోటోలు పత్రికలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులపై దృష్టి సారించి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన అవసరం ఉందని వారు కోరారు స్థానికులు పంచాయతీ కార్యదర్శి వద్దకు సమస్యను తీసుకెళ్లడం ద్వారా గతంలో ఆర్ అండ్ బీ వారు హైవే పక్కన డ్రెయిన్ లు వేసి వారు అక్కడక్కడ కాలువలను వేయకుండా పూర్తి గా ముగించుకుండ అక్కడక్కడ ఆపివేయడం ద్వారా ఈ సమస్య ఎదురు అవుతుందని తెలియజేశారు పలు మార్లు వారితో మాట్లాడిన వారి వద్దనుండి సరిగా స్పందన రాలేదుని ఆ విషయాన్ని మండల స్థాయి అధికారులకు సమాచారం అందించామని తెలిపారు వర్షం కురిసిన ప్రతి సారి స్థానిక సర్పంచ్ అఖిల జాఫర్ తాత్కాలికంగా సమస్య పరిష్కరించిన తమకు శాశ్వత పరిష్కారం కావాలని గ్రామస్తులు కోరడమైనది మరి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ ప్రకర్ జ్కెన్



**బాపట్ల -నవభూమి:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రకర్ జ్కెన్ అధికారులు ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ ఆక్రమణలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.భూఆక్రమణలపై మండల స్థాయిలో అధికారులు ప్రతి గురువారం ప్రజలు అర్జీలు తీసుకొని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,జిల్లా సహకారశాఖ అధికారి శ్యామ్ సన్,జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా,జిల్లా ఉద్యానశాఖ అధికారి జన్నెమ్మ,మార్కెటింగ్‌శాఖ ఏడి రమేష్ బాబు పాల్గొన్నారు.

## సైనికుల కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణ

### జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్




**బాపట్ల - నవభూమి :** దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరణలో జిల్లా అధికారులందరూ సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ తెలిపారు.సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సంబంధించి రూపొందించిన గోడపత్రాన్ని సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించారు.సైనికుల కుటుంబాల సహాయార్థం విరాళాల సేకరలో అధికారులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కోరారు.జిల్లా సైనిక సంక్షేమశాఖ వారు రూపొందించిన స్టిక్కర్లను జిల్లా అధికారులు అందరూ వారి సిబ్బందిచే కొనుగోలు చేయించాలన్నారు.అధిక మొత్తంలో విరాళాలు సేకరించడం ద్వారా సైనిక కుటుంబాలను ఆదుకోవచ్చన్నారు.ఆ నిధిని జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారికి అందించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యామ్ సన్,జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎంపర్యటన భద్రతపర్వాట్లు పరిశీలన

**బాపట్ల -నవభూమి :** డిసెంబర్ 7న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన నిమిత్తం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలిపాడ్ ఏర్పాటు చేయు ప్రదేశాన్ని,బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను,నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని,చుట్టుపక్కల ప్రదేశాలను సోమవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి క్షుణ్ణంగా పరిశీలించారు.భద్రతాపరంగా పోలీస్ అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు చేశారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలు,పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు వచ్చి వెళ్లడానికి అనుకూలంగా ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేయుట గురించి పోలీసు అధికారులతో చర్చించారు.



## గుడివాడ పురపాలక సంఘంలో

# రాజ్యమేలుతున్నఉద్యోగి?

◆ **ఎరియర్ జీతాలు,మెడికల్ బిల్స్ చేయాలి అంటే ప్రత్యేక ముడుపులు తప్పవు**



**గుడివాడ నవభూమి:-** ముడుపులు చెల్లించని వారి జీతభత్యాలు నెలలు గడిచినా జమకానట్టే. జూనియర్ ఆసిస్టెంట్‌పై పలు సార్లు పురపాలక సంఘ శానిటేషన్ ఉద్యోగులు ఉన్నత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం.చిన్న స్థాయి ఉద్యోగి అయినా తప్పనిసరి ముడుపులు ముట్టజెప్పాలిసిందే..సబ్-ట్రెజరీ కార్యాలయం పేరుతో దొరికినంత దోచుకోవడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న .విధులకు రాని ఉద్యోగులకు మచ్చురు వేస్తున్న శానిటేషన్ ఇన్స్పెక్టర్స్ తో చేతులు కలిపి... చేయని ఉద్యోగాలకు జీతాలు చెల్లిస్తున్నారంటూ పురపాలక సంఘంలో గుసగుసలు. ఇతను గతంలో ఎఫ్-2 క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో దోమల ఫోగ్గింగ్ కు సంబంధింది ఆయిల్ బిల్స్ లో కొన్ని అవకతవకలు జరిగి ఎక్కడ బిల్లులు అక్కడే ఉండిపోగా... ఫోగ్గింగ్ బిల్లులు పేర్కొనిపోయి ఉన్నాయని దాని విషయమై వెహికల్ ఇన్స్పెక్టర్ ౨ పెట్రోల్ బంక్ యాజమాన్యం బిల్లుల కోసం ఎఫ్-2 క్లర్క్ ను సంప్రదించగా ముడుపులు చెల్లించక పోవడంతో వాటిని పక్కన పెట్టడం జరిగిందని పురపాలక సంఘంలో గుసగుసలాడుతున్నారు. ఈ భాగోతం బయటికి పొక్కటంతో గుడివాడ పురపాలక సంఘం నందు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుర్చీ కోసం ఓ రాజకీయ ప్రముఖుడు ద్వారా అడ్డదారిలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో ఉయ్యూరు నగర పంచాయతీ నందు ఆర్.ఐ గా విధులు నిర్వహించిన సమయంలో... మరియు... కొండపల్లి పురపాలక సంఘం నందు ఆర్.ఐ గా విధులు నిర్వహించిన సమయంలోను ఇతనిపైన అనేక అవినీతి ఆరోపణలు ఉండడంతో మున్సిపల్ అధికారులు ఇతన్ని రెవెన్యూ సెక్షన్ కు బదిలీ చేయుటకు భయపడుతున్నారు. ఏ ఉద్యోగి విధులు నిర్వహించినా జీతభత్యాల కోసమే. గుడివాడ పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ గుడివాడ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న శానిటేషన్ ఉద్యోగులు.. కొందరికి చదువు నాగరికత లేక అయ్యా బాబు అని బ్రతిమిలాడినా.. శానిటేషన్ ఉద్యోగుల దగ్గర సైతం కాసుల కోసం వెంపర్లాడుతున్న ఇతను.అలాంటి ఈ ఇతను లంచం లేనిదే మంచం దిగనని మారం చేస్తున్నా,అనేక అవినీతి ఆరోపణలు ఇతనిపై ఉన్నా, ఇప్పటికీ వస్తున్న ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పురపాలక సంఘంలో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి..

## మద్యం మత్తులో బావిలోపడి వ్యక్తి మృతి



**పెద్దపంజాణి నవభూమి డిసెంబర్ 2** పెద్దపంజాణి మండలం పట్టగానే పల్లి గ్రామానికి చెందిన ఏం గోపాల్ కుమారుడు ఏం విజయేంద్ర 43 సంవత్సరాలు కళు ్ళపల్లి గ్రామ సమీప ప్రాంతంలో వ్యవసాయ భూముల వద్ద పాడు బడ్డ బావిలో రెండు రోజుల క్రితం పడి మృతి చెందడం జరిగింది గ్రామస్తుల కథనం మేరకు పెద్దపంజాణి మండలం పట్టగానే పల్లి చెందిన ఎం విజయేంద్ర కల్లుపల్లిలో సొంత పనుల నిమిత్తం అక్కడకి వచ్చి పని ముగించిన తరువాత సమీపం లోని వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పాడుబడ్డ బావి వద్ద ఉదయం తన ద్విచ్రవాహనం లో అక్కడకి చేరుకొని మద్యం సేవించి మద్యం మత్తులో బావి పక్కన పడి ఉండడం గమనించి పక్కకు ఎత్తి పడుకోబెట్టడం జరిగింది మధ్యాహ్నం వరకు అక్కడే ఉండి సాయంత్రం కనిపించక పొగ అతని ద్విచక్ర వాహనం అక్కడే ఉండగా మరియు అతని టవాల్ చెప్పులు బావి పక్కనే ఉండడం ద్వారా గ్రామస్తులు బావిలో పడిపోయాడనే అనుమానంతో తెలియజేశారు అది గమనించిన కొంతమంది జేసిపి సహాయం ద్వారా గాలించినా ఫలితం లెకేపోయింది తరువాత గ్రామస్తులు పలమనేరు లోని ఫైర్ ఆఫీసు కు సమాచారం అందించగా వారు వచ్చి ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేక వెనుదిరిగారు శనివారం ఉదయం నుండి ఎంత ప్రయత్నించినా ఫలితం లేక రెండు రోజుల తరువాత సోమవారం ఉదయం శవం బావిలో తేలడం తో గంగవరం పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు పోలీసుల సమాచారం మేరకు మృతుడు ఏం వెజయేంద్రకి భార్య ఇద్దరు కుమర్తెలున్నారు తెలియజేశారు

## పారదర్శకంగా బహిరంగ వేలం వేయాలి

### టిడిపి,జనసేన



**తిరుపతి, డిసెంబర్ 2(నవభూమి):** పారదర్శకంగా వేలం పాట నిర్వహించి పంచాయతీ ఆదాయాన్ని పెంచాలని రేణిగుంట పట్టణ కూటమి నాయకులు సోమవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి మణి కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన కూటమి నాయకులు మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ,మాజీ ఉప సర్పంచ్ మునిర్, వార్డు సభ్యులు రాజేష్ రెడ్డి, ఆఫ్రోజ్,జనసేన నాయకుడు ల్యాబ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి,అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**కౌతాళం, డిసెంబర్02(నవభూమి న్యూస్):** మండలంలోని ఎరిగేరి గ్రామంలో జగనన్న కాలనీలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ పైచర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే.మల్లయ్య, మండల కన్వీనర్ ఈరన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కాలనీలో పర్యటించారు. గత ప్రభుత్వంలో ప్రత్యేకంగా ప్రజల సౌకర్యార్థం జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారని, ఆ జగనన్న కాలనీ ఇళ్లను కట్టడానికి కాంట్రాక్టర్లకు అప్పగించారన్నారు. ఆ గ్రామంలో మొత్తం 239 ఇళ్లు మంజూరయ్యాన్నారు. జగనన్న కాలనీలో 54 బేస్ మట్టం వేసినారని, 47 ఇళ్లు, బేస్ మట్టం వరకు వేశారన్నారు. మిగిలిన 7 ఇళ్లు లెంటల్ లెవెల్ వరకు వేశారన్నారు. కాంట్రాక్టర్ 74 ఇళ్లు పూర్తి చేసినట్లు ,ఒక్కొక్క ఇంటిపై ఒక లక్ష యాభై వేల రూపాయలు1,50,000 డ్రా చేసుకున్నాడన్నారు. ఆ గ్రామంలో జగనన్న ఇళు ్ల ఒక్కటి కూడా టాప్ వేయలేదని, అవి నాసిరకంగా నిర్మించారన్నారు. వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓకు సిపిఎం పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, ఉల్లిగయ్య తదితరులు పాల్గొన్నారు.

